ఎల్ఎల్బీ ఇలా చేయొచ్చా?

ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాను. ఈవినింగ్ కాలేజీలో ఎల్ఎల్బీ చేయాలని ఉంది. హైదరాబాద్‌లో ఎక్కడ ఇలా చదివే అవకాశం ఉంది? - జి.హరి

■ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రెగ్యులేషన్స్ ప్రకారం ఎల్ఎల్బీ ప్రోగ్రాంను ఈవెనింగ్ కాలేజీ/ దూరవిద్య/ పార్ట్ టైం ద్వారా చదవడం కుదరదు. ఎల్ఎల్బీ డిగ్రీ చదవాలన్న కోరిక బలంగా ఉంటే ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగానికి విరామాన్ని ఇవ్వండి. లా సెట్‌లో మెరుగైన ర్యాంకు పొంది రెగ్యులర్‌గానే చదవండి. కొంత మంది ప్రభుత్వ/ ప్రైవేటు ఉద్యోగం చేస్తూనే రెగ్యులర్‌గా ఎల్ఎల్బీ చదివే ప్రయత్నం చేస్తున్నారు. అలా పొందిన ఎల్ఎల్బీ డిగ్రీతో ఉపాధి పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్



చిన్న వయసులోనే భారత సైన్యంలో అధికారిగా విధులు నిర్వర్తించాలనుకుంటున్నారా? అయితే ఎన్‌డీఏ అండ్ ఎన్ఏ పరీక్షకు సిద్ధం కండి. త్రివిధ దళాల్లో తిరుగులేని కెరియర్ ఆశించేవారు రాయాల్సిన పరీక్షల్లో ఇది ముఖ్యమైంది. ఎంపికైనవారు బీఏ/బీఎస్సీ/ బీటెక్ ఉచితంగా చదువుకుంటూ, శిక్షణ పొందుతారు. ఉద్యోగంలో ఆకర్షణీయ వేతనం, ప్రోత్సాహకాలు అందుకుంటారు. తక్కువ వ్యవధిలోనే అత్యున్నత స్థాయిని అందించే ఈ పరీక్ష వివరాలు..

త్రివిధ దళాల్లో తిరుగులేని కెరియర్!

ఎన్‌డీఏ అండ్ ఎన్ఏ 2024(I) ప్రకటన

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఏడాదికి రెండుసార్లు క్రమం తప్పకుండా నేషనల్ డిఫెన్స్ అకాడెమీ అండ్ నేవల్ అకాడెమీ (ఎన్‌డీఏ అండ్ ఎన్ఏ) పరీక్షను నిర్వహిస్తోంది. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులు, ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం కోర్సుల్లో ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. మహిళలకూ అవకాశం ఉంది. నియామక ప్రక్రియ కఠినంగా ఉన్నప్పటికీ 40 శాతం మార్కులు పొందితే ఏదో ఒక సర్వీస్ ఖాయమవుతుంది. వీరు నేషనల్ డిఫెన్స్ అకాడెమీ, పుణేలో.. బీటెక్, బీఎస్సీ, బీఏ కోర్సులు, నేవల్ అకాడెమీ, ఎజిమాళలో బీటెక్ (నేవల్ ఆర్కిటెక్చర్) విద్య అభ్యసించవచ్చు. వసతి, భోజనం, బట్టలు...అన్నీ ఉచితమే. విజయవంతంగా చదువు పూర్తిచేసుకున్నవారికి జేఎన్‌యూ, న్యూఢిల్లీ డిగ్రీ పట్టా అందిస్తుంది. అనంతరం సంబంధిత విభాగాల ట్రేడ్ శిక్షణకు పంపుతారు. ఇది సుమారు ఏడాది నుంచి 18 నెలలు కొనసాగుతుంది. ఈ సమయంలో ప్రతి నెలా రూ. 56,100 స్టైపెండ్ అందుతుంది.

ఉద్యోగంలో..

విధుల్లోకి చేరిన తర్వాత లెవెల్ 10 మూలవేతనం రూ.56,100 చెల్లిస్తారు. దీనికి అదనంగా మిలిటరీ సర్వీస్ పే రూ.15,500 ఉంటుంది. డీఏ, హెచ్ఆర్ఏ, ప్రోత్సాహకాలు అందరికీ దక్కుతాయి. ఆర్మీలో లెఫ్టినెంట్, నేవీలో సబ్ లెఫ్టినెంట్, ఎయిర్‌ఫోర్స్‌లో ఫ్లయింగ్ ఆఫీసర్ హోదాలు కేటాయిస్తారు. ఇవన్నీ సమాన స్థాయివే. రెండేళ్ల అనుభవంతో పదోన్నతి పొందవచ్చు. ఆరేళ్ల తర్వాత మరొకటి, పదమూడేళ్లకు మరో పదోన్నతి దక్కుతుంది. పదమూడేళ్ల అనుభవంతో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌ల్లో వరుసగా.. లెఫ్టినెంట్ కర్నల్, కమాండర్, వింగ్ కమాండర్ స్థాయికి చేరుకుంటారు. అనంతరం ప్రతిభ ప్రాతిపదికన మిగిలిన హోదాలు దక్కుతాయి. అత్యున్నత ప్రతిభ చూపినవారు భవిష్యత్తులో సంబంధిత విభాగాలకూ, త్రివిధ దళాలకూ అధిపతి కాగలరు.

ఎంపిక ఇలా

పరీక్ష, ఇంటర్వ్యూలతో నియామకాలుంటాయి. పరీక్షలో రెండు పేపర్ల నుంచి 900 మార్కులకు ప్రశ్నలు వస్తాయి. ఒక్కో పేపర్ వ్యవధి రెండున్నర గంటలు. పేపర్-1 మ్యాథ్స్ 300 మార్కులకు ఉంటుంది. మొత్తం 120 ప్రశ్నలు వస్తాయి. ప్రతి ప్రశ్నకు రెండున్నర మార్కులు. పేపర్-2లో జనరల్ ఎబిలిటీ విభాగం నుంచి 150 ప్రశ్నలు 600 మార్కులకు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. ఇందులో పార్ట్ ఎ ఇంగ్లిషుకు 200, పార్ట్ బి జనరల్ నాలెడ్జ్‌కి 400 మార్కులు. ఇంగ్లిష్‌లో 50, జనరల్ నాలెడ్జ్ విభాగంలో.. ఫిజిక్స్ 25, కెమిస్ట్రీ 15, జనరల్ సైన్స్ 10, చరిత్ర, స్వాతంత్ర్యోద్యమాలు 20, భూగోళశాస్త్రం 20, వర్తమానాంశాల నుంచి 10 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వస్తాయి. తప్పు సమాధానాలకు ఆ ప్రశ్నకు కేటాయించిన మార్కులో మూడో వంతు తగ్గిస్తారు.

పరీక్షలో అర్హతకు సబ్జెక్టులవారీ 25 శాతం మార్కులు పొందాలి. అర్హత మార్కులు పొందినవారి జాబితా నుంచి మెరిట్ ప్రకారం కొంతమందికి సర్వీస్ సెలక్షన్ బోర్డు (ఎస్ఎస్‌బీ) ఆధ్వర్యంలో ఇంటెలిజెన్స్ అండ్ పర్సనాలిటీ టెస్టులు యూపీఎస్సీ నిర్వహిస్తుంది. ఈ విభాగానికి 900 మార్కులు కేటాయించారు. ఇందులో.. గ్రూప్ టెస్టులు, గ్రూప్ డిస్కషన్, గ్రూప్ ప్లానింగ్, అవుట్‌డోర్ గ్రూప్ టాస్కుల్లో ప్రతిభ చూపాలి. వీటిని రెండంచెల్లో ఐదు రోజులు నిర్వహిస్తారు. తొలిరోజు పరీక్షల్లో అర్హత సాధించినవారికే మిగిలిన నాలుగు రోజుల టాస్క్, ఇంటర్వ్యూలు కొనసాగుతాయి. రాత పరీక్ష, సర్వీస్ సెలక్షన్ బోర్డు ఇంటర్వ్యూల్లో వచ్చిన మొత్తం మార్కుల మెరిట్‌తో తుది నియామకాలుంటాయి. అవకాశం వచ్చినవారికి జనవరి, 2025 నుంచి శిక్షణ, తరగతులు ప్రారంభమవుతాయి.

గత కటాఫ్

2023(1) పరీక్షలో 301 మార్కులతో ఇంటర్వ్యూకు, 664 మార్కులు పొందిన వారు ఏదో ఒక విభాగానికి ఎంపికయ్యారు. 2022(2) పరీక్షలో 900కు 316 మార్కులు పొందినవారు ఇంటర్వ్యూకు అర్హత సాధించారు. శిక్షణకు అవకాశం వచ్చిన చివరి అభ్యర్థి పొందిన మార్కులు 678. అంటే పరీక్ష, ఇంటర్వ్యూల్లో 1800కు 40 శాతం (720) మార్కులు పొందినవారు విజయవంతం కావచ్చు.

ఎంపీసీతో సులువు

పరీక్షను ఏటా రెండుసార్లు నిర్వహిస్తున్నారు. తాజాగా ఇంటర్మీడియట్ పూర్తిచేసుకున్నవారు గరిష్ఠ వయసును పరిగణలోకి తీసుకుంటే కనీసం ఆరేడుసార్లు ఎన్‌డీఏ అండ్ ఎన్ఏ రాసుకోవచ్చు. అందువల్ల దీన్నే లక్ష్యంగా చేసుకుని, శ్రద్ధగా సన్నద్ధమైతే విజయం సాధించగలరు. ఎంపీసీ విద్యార్థులకు కొంత అనుకూలం. అర్ధ భాగం మార్కులు ఈ సబ్జెక్టుల నుంచే ఉంటాయి. పేపర్-1లో మ్యాథ్స్ 300, పేపర్-2లో ఫిజిక్స్, కెమిస్ట్రీ 160 మొత్తం 460 మార్కులకు ఎంపీసీ నుంచే ప్రశ్నలొస్తాయి. ఇతర గ్రూపుల విద్యార్థులు ఈ సబ్జెక్టుల్లో మార్కులకు అదనంగా శ్రమించాలి.

ఉపయోగపడే పుస్తకాలు

- టాటా మెక్ గ్రాహిల్స్, అరిహంత్ పబ్లిషర్ల ఎన్‌డీఏ పుస్తకాల్లో ఏదైనా తీసుకోవచ్చు.
- లూసెంట్స్ జనరల్ నాలెడ్జ్ జీకే ప్రశ్నలకు ఉపయోగం.
- మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలకు ఎన్‌సీఈఆర్‌టీ 11, 12 తరగతుల పాఠ్యపుస్తకాలు చాలు.
- చరిత్ర, భూగోళశాస్త్రం, జనరల్ సైన్స్ విభాగాల్లోని ప్రశ్నలకు ఎన్‌సీఈఆర్‌టీ 8, 9, 10 తరగతులతోపాటు ప్లస్ 1, 2 పుస్తకాలు.

సన్నద్ధత మెలకువలు

- నోటిఫికేషన్‌లో సిలబస్ వివరాలు ప్రకటించారు. వాటిని బాగా పరిశీలించి, సీబీఎస్ఈ 10, 11, 12 తరగతుల పుస్తకాలను అధ్యయనం చేయాలి. ముందుగా ప్రాథమికాంశాలపై దృష్టి పెట్టాలి. 8,9,10 తరగతుల మ్యాథ్స్, సైన్స్, సోషల్ పాఠ్యపుస్తకాలు చదివి, ముఖ్యాంశాలు నోట్సు రాసుకోవాలి.
- ప్రతి విభాగం, అంశంలోనూ వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధన చేయాలి.
- పాత ప్రశ్నపత్రాలు పరిశీలించాలి. యూపీఎస్సీ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చు. వీటిని శ్రద్ధగా గమనించాలి. విభాగాలు, అంశాలవారీ ప్రశ్నలు ఎలా అడుగుతున్నారు, వాటిని ఎదుర్కోవడానికి సన్నద్ధత ఏ విధంగా ఉండాలో తెలుసుకోవాలి.
- అధ్యయనం పూర్తయిన తర్వాత వీలైనన్ని మాక్ పరీక్షలు రాయాలి. ఫలితాలు విశ్లేషించుకోవాలి. తప్పులు చేస్తోన్న సబ్జెక్టులు/ పాఠ్యాంశాలకు ప్రాధాన్యమివ్వాలి. తర్వాత పరీక్షల్లో అవి పునరావృతం కాకుండా చూడాలి. సన్నద్ధతలో ఏవైనా లోపాలు ఉంటే సరిచేసుకోవాలి.
- మాథ్స్ ప్రశ్నలకు సమయం సరిపోకపోవచ్చు. వీలైనన్ని మాదిరి ప్రశ్నల సాధనతో వేగం, కచ్చితత్వాన్ని అందుకోవచ్చు. ఇబ్బంది పెడుతోన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- రుణాత్మక మార్కులున్నందున తెలియని ప్రశ్నలను వదిలేయాలి. సమాధానం కోసం ఎక్కువ సమయం అవసరమయ్యేవాటిని చివరలోనే ప్రయత్నించాలి.
- పరీక్షకు పది రోజుల ముందు నుంచీ పూర్తిగా రివిజన్‌కే కేటాయించాలి. ముఖ్యాంశాలను మరోసారి బాగా చదవాలి.

ఏ సబ్జెక్టు.. ఎలా?

- **గణితం:** ప్రాథమికాంశాలు, సూత్రాలు, అనువర్తనంపై దృష్టి సారించాలి. ఈ పేపర్‌లో ప్రశ్నలు 8 అధ్యాయాల నుంచి అడుగుతున్నారు. పాతప్రశ్నపత్రాలు గమనించి ఎక్కువ ప్రశ్నలు వస్తోన్న అంశాలకు అధిక ప్రాధాన్యమివ్వాలి.
- **భౌతిక శాస్త్రం:** కాన్సెప్ట్ ఆధారిత ప్రశ్నలు అడుగుతున్నారు. సూత్రాలు, అనువర్తనంపై అవగాహన పెంచుకోవాలి.
- **రసాయనశాస్త్రం:** మూలకాల వర్గీకరణ, సమ్మేళనాలు, మిశ్రమాలపై దృష్టి సారించాలి.
- **ఇంగ్లిష్:** అభ్యర్థి భాషను ఎలా అర్థం చేసుకుంటున్నారో తెలుసుకునేలా ప్రశ్నలు వస్తాయి. వ్యాకరణం, పదసంపదకు ప్రాధాన్యం. వీలైనన్ని కొత్త పదాలను తెలుసుకోవాలి. వాక్యంలోని పదాలు ఒక క్రమంలో అమర్చగలగాలి. అర్థాలు, వ్యతిరేకాలు, తప్పుని గుర్తించడం, జాతీయాలు, సామెతలు, కాంప్రహెన్షన్, ఖాళీని పూరించడం...వీటిలో వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధించాలి.
- **కరెంట్ అఫైర్స్:** ఈ విభాగంలో ఏప్రిల్ 2023 నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నెలకొన్న కీలక పరిణామాలపై ప్రశ్నలు రావచ్చు. పత్రికలు చదువుతున్నప్పుడే ముఖ్యాంశాలను రాసుకోవాలి. పరీక్షకు ముందు వాటిని ఒకసారి చదవాలి.

ముఖ్య వివరాలు

- **ఖాళీలు:** 400. నేషనల్ డిఫెన్స్ అకాడెమీలో 370, నేవల్ అకాడెమీ (10+2 క్యాడెట్ స్కీం)లో 30 ఉన్నాయి. నేషనల్ డిఫెన్స్ అకాడెమీలో.. ఆర్మీ 208 (10 మహిళలకు), నేవీ 42 (12 మహిళలకు), ఎయిర్‌ఫోర్స్ - ఫ్లయింగ్ 92 (2 మహిళలకు), గ్రౌండ్ డ్యూటీ టెక్ 18 (2 మహిళలకు), గ్రౌండ్ డ్యూటీ నాన్ టెక్ 10 (2 మహిళలకు) ఉన్నాయి. నేవల్ అకాడెమీలోని 30 ఖాళీల్లో 9 మహిళలకు కేటాయించారు.
- **అర్హత:** ఆర్మీ వింగ్ పోస్టులకు ఏదైనా గ్రూపుతో ఇంటర్. ఎయిర్‌ఫోర్స్, నేవల్ వింగ్స్ (ఎన్‌డీఏ), 10+2 క్యాడెట్ ఎంట్రీ స్కీమ్ (ఇండియన్ నేవల్ అకాడమీ) ఖాళీలకు ఎంపీసీ గ్రూపుతో ఇంటర్. ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం కోర్సులు చదువుతున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు.
- **వయసు:** జులై 2, 2005 - జులై 1, 2008 మధ్య జన్మించినవారు అర్హులు. నిర్దేశిత శారీరక ప్రమాణాలు తప్పనిసరి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులు:** జనవరి 9 సాయంత్రం 6 వరకు స్వీకరిస్తారు.
- **ఫీజు:** రూ.వంద. మహిళలు, ఎస్సీ, ఎస్టీలు చెల్లించనవసరం లేదు.
- **పరీక్ష తేదీ:** ఏప్రిల్ 21.
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, వరంగల్, అనంతపురం
- **వెబ్‌సైట్:** https://upsc.gov.in/

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

గోలర్ వెబ్ సొల్యూషన్స్

1. ఫైనాన్స్

స్టైపెండ్: నెలకు రూ. 4,500-6,500
దరఖాస్తు గడువు: జనవరి 3
అర్హతలు: అకౌంటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఫైనాన్షియల్ మోడలింగ్, ఇన్వెస్టింగ్, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, ట్యాలీ నైపుణ్యాలు
☛ internshala.com/i/093e85

2. స్టాక్ మార్కెట్ రిసెర్చ్

స్టైపెండ్: నెలకు రూ. 5,000-10,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 30
అర్హతలు: ఇన్వెస్టింగ్, స్టాక్ ట్రేడింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/4fb405

ఫేస్‌బుక్ మార్కెటింగ్

సంస్థ: స్కిల్‌స్ట్రీట్
స్టైపెండ్: నెలకు రూ. 4,000
దరఖాస్తు గడువు: జనవరి 3
అర్హతలు: కంటెంట్ రైటింగ్, ఫేస్‌బుక్ మార్కెటింగ్, వీడియో ఎడిటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/c4205a

సినిమేటిక్స్ (అన్‌రియల్ ఇంజిన్)

సంస్థ: ఐడీజడ్ డిజిటల్
స్టైపెండ్: నెలకు రూ. 8,000
దరఖాస్తు గడువు: జనవరి 4
అర్హతలు: అన్‌రియల్ ఇంజిన్ నైపుణ్యం
☛ internshala.com/i/f2ac92

యాంకరింగ్

సంస్థ: వెబ్3 ఓ క్లాక్
స్టైపెండ్: నెలకు రూ. 5,000
దరఖాస్తు గడువు: జనవరి 4
అర్హతలు: యాంకరింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, హిందీ మాట్లాడటంలో నైపుణ్యం
☛ internshala.com/i/b8f03c

మార్కెట్ రిసెర్చ్

సంస్థ: డినోకార్ట్
స్టైపెండ్: నెలకు రూ. 6,500
దరఖాస్తు గడువు: జనవరి 4
అర్హతలు: మార్కెట్ రిసెర్చ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/87b1ff

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: విప్రోమ్ టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ. 5,000
దరఖాస్తు గడువు: జనవరి 4
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
☛ internshala.com/i/1b2cb2

వీడియో ఎడిటింగ్/ మేకింగ్

సంస్థ: బాలీగ్రాడ్ స్టూడియోజ్
స్టైపెండ్: నెలకు రూ. 5,000
దరఖాస్తు గడువు: జనవరి 4
అర్హతలు: అడోబ్ ప్రీమియర్ ప్రో, ఫైనల్ కట్ ప్రో నైపుణ్యాలు
☛ internshala.com/i/54b032

3డీ మోడల్ అండ్ రెండరింగ్

సంస్థ: లిలక్ మెజాయిక్
స్టైపెండ్: నెలకు రూ. 8,000
దరఖాస్తు గడువు: జనవరి 4
అర్హతలు: 3డీస్ మ్యాక్స్, యూనిటీ 3డీ, యూనిటీ ఇంజిన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/b91fcd

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

గుంటూరులో పారామెడికల్...

గుంటూరులోని హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్- జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో కాంట్రాక్ట్/ ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన 94 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

ఖాళీలున్న వైద్య సంస్థలు: గుంటూరులోని జీఎంసీ, జీజీహెచ్, ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్.

ఖాళీలు: ల్యాబ్ టెక్నీషియన్, అనస్థీషియా టెక్నీషియన్, బయో-మెడికల్ టెక్నీషియన్, సీటీ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, ఎలక్ట్రీషియన్, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్, రేడియోగ్రాఫర్, స్టోర్ కీపర్, పర్సనల్ అసిస్టెంట్ తదితరాలు.

అర్హత: పోస్టును అనుసరించి 7వ తరగతి, పదో తరగతి, ఐటీఐ, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమా.

వయసు: 42 సంవత్సరాలు మించకూడదు.

దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను ప్రిన్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ వైద్య కళాశాల, గుంటూరు చిరునామాకు పంపించాలి.

దరఖాస్తుకు చివరి తేదీ: 30-12-2023.

వెబ్‌సైట్: https://guntur.ap.gov.in/

ప్రాజెక్ట్ అసోసియేట్‌లు

హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్- సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ- (సీసీఎంబీ) ఒప్పంద ప్రాతిపదికన 15 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ప్రాజెక్ట్ అసోసియేట్-I: 04
- సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్: 03
- రిసెర్చ్ అసోసియేట్-I: 01
- ప్రాజెక్ట్ సైంటిస్ట్-I: 01
- రిసెర్చ్ అసోసియేట్: 01
- ప్రాజెక్ట్ అసోసియేట్-I: 01
- సీనియర్ రిసెర్చ్ ఫెలో: 01
- జూనియర్ రిసెర్చ్ ఫెలో: 01
- సైంటిఫిక్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్: 02

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీతో పాటు పని అనుభవం.

ఎంపిక: పరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 26-12-2023.

వెబ్‌సైట్: https://www.ccmb.res.in/Careers/Project-Positions

వాక్‌ఇన్

ప్రోగ్రామ్ మేనేజర్ పోస్టులు

హైదరాబాద్‌లోని సీసీఎంబీ ఒప్పంద ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ప్రోగ్రామ్ మేనేజర్: 01
- ఫైనాన్షియల్ అసిస్టెంట్: 01

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీతో పాటు పని అనుభవం.

ఎంపిక: పరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.

వాక్-ఇన్-ఇంటర్వ్యూ తేదీ: 28.12.2023.

స్థలం: సీసీఎంబీ, హైదరాబాద్.

వెబ్‌సైట్: https://www.ccmb.res.in/Careers/Project-Positions

ప్రవేశాలు

ఉపాధి ఆధారిత సాంకేతిక శిక్షణ

యాదాద్రి భువనగిరి జిల్లా జలాల్‌పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ... ఉపాధి ఆధారిత సాంకేతిక శిక్షణ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల గ్రామీణ ప్రాంత అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ, భోజనం, వసతి కల్పిస్తారు.

1. బేసిక్ కంప్యూటర్స్ (డేటా ఎంట్రీ ఆపరేటర్): 3 నెలలు **అర్హత:** ఇంటర్
2. అకౌంట్స్ అసిస్టెంట్(ట్యాలీ): 3 నెలలు **అర్హత:** బీకాం
3. కంప్యూటర్ హార్డ్‌వేర్ అసిస్టెంట్: 3 నెలలు **అర్హత:** ఇంటర్
4. ఆటోమొబైల్- టూ వీలర్ సర్వీసింగ్: 3 నెలలు **అర్హత:** పదోతరగతి
5. సెల్‌ఫోన్ అండ్ ఎలక్ట్రానిక్ డివైజ్ రిపేర్: 4 నెలలు **అర్హత:** పదోతరగతి
6. ఎలక్ట్రీషియన్ (డొమెస్టిక్): 5 నెలలు **అర్హత:** పదోతరగతి, ఐటీఐ
7. సోలార్ సిస్టమ్ ఇన్‌స్టలేషన్/ సర్వీస్: 4 నెలలు **అర్హత:** పదోతరగతి, ఐటీఐ

వయసు: 18-35 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు: అర్హతలుండి, ఆసక్తి ఉన్న అభ్యర్థులు నిజ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, నకళ్లు, ఫొటోలతో సంస్థ చిరునామాలో సంప్రదించాలి.

అడ్మిషన్ తేదీ: 02.01.2024 ఉదయం 10 గంటలు.

చిరునామా: స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ, జలాల్‌పూర్(గ్రామం), పోచంపల్లి(మండలం), యాదాద్రి భువనగిరి జిల్లా.

వెబ్‌సైట్: https://www.srtri.com/index.php



సీసీఎంబీలో చేరతారా?

టెక్నీషియన్ పోస్టులు

హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్-సీసీఎంబీ (సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ) టెక్నీషియన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ట్రేడ్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

ఈ పోస్టులకు పోటీపడాలంటే సైన్స్ సబ్జెక్టుతో ఎస్ఎస్సీ/ పదో తరగతి 55 శాతం మార్కులతో ఉత్తీర్ణుల్వావాలి. ఐటీఐ పాసవ్వాలి. ల్యాబొరేటరీ యానిమల్ ఫెసిలిటీ/ యానిమల్ హౌస్ (ల్యాబ్ యానిమల్ హ్యాండ్లింగ్/ బ్రీడింగ్)లో 3 ఏళ్ల పని అనుభవం ఉండాలి.

దరఖాస్తు రుసుము రూ.100. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళలు ఫీజు చెల్లించనవసరం లేదు.

మొత్తం 40 ఉద్యోగాల్లో అన్‌రిజర్వుడ్‌కు 18, ఈడబ్ల్యూఎస్‌లకు 02, ఓబీసీలకు 10, ఎస్సీలకు 07, ఎస్టీలకు 03 కేటాయించారు.

యానిమల్ హౌస్, క్యాంటీన్, గెస్ట్‌హౌస్, ఫార్మసిస్ట్, ఎల్‌టీఎస్, ఐటీ లెకోన్స్, ఆర్ అండ్ ఏసీ, ప్లంబర్, మేసన్రీ, కార్పెంటరీ, ల్యాబొరేటరీ, ట్రాన్స్‌పోర్ట్ మొదలైన విభాగాల్లో ఈ ఖాళీలు ఉన్నాయి.

20.01.2024 నాటికి అభ్యర్థుల వయసు 28 సంవత్సరాలు మించకూడదు. గరిష్ఠ వయసులో ఎస్సీ, ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీలకు 3 ఏళ్లు, దివ్యాంగులకు 10-15 ఏళ్లు, ఎక్స్-సర్వీస్‌మెన్‌లకు తాజా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మినహాయింపు ఉంటుంది.

ఎంపిక: అభ్యర్థుల ఎంపిక రెండు దశల్లో జరుగుతుంది. స్టేజ్-1లో ట్రేడ్ టెస్ట్ నిర్వహిస్తారు. సంబంధిత సబ్జెక్టులో అభ్యర్థికి ఉండే పరిజ్ఞానాన్ని పరీక్షిస్తారు.

స్టేజ్-2లో

రాత పరీక్ష ఓఎంఆర్/ కంప్యూటర్ ఆధారిత ఆబ్జెక్టివ్ మల్టిపుల్ ఛాయిస్ విధానంలో ఉంటుంది. ప్రశ్నలు హిందీ, ఇంగ్లిష్ భాషల్లో ఉంటాయి. ఇవి ఎస్ఎస్సీ/ ఐటీఐ/ పన్నెండో తరగతి స్థాయిలో ఉంటాయి. మొత్తం 150 ప్రశ్నలు ఉంటాయి. పరీక్ష వ్యవధి 2 గంటల 30 నిమిషాలు.

☛ **పేపర్-1:** మెంటల్ ఎబిలిటీ టెస్ట్ 50 ప్రశ్నలు - 100 మార్కులు. ప్రతి సరైన సమాధానానికీ 2 మార్కులు. నెగెటివ్ మార్కులు లేవు. వ్యవధి 1 గంట. మెంటల్ ఎబిలిటీలో జనరల్ ఇంటెలిజెన్స్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, రీజనింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్, సిట్యుయేషనల్ జడ్జిమెంట్ మొదలైనవి ఉంటాయి.

☛ **పేపర్-2:** జనరల్ అవేర్‌నెస్ 25 ప్రశ్నలు - 75 మార్కులు. సరైన సమాధానానికి 3 మార్కులు. ప్రతి తప్పు సమాధానానికీ 1 మార్కు తగ్గిస్తారు.

☛ ఇంగ్లిష్ లాంగ్వేజ్ 25 ప్రశ్నలు - 75 మార్కులు. సరైన సమాధానానికి 3 మార్కులు. ప్రతి తప్పు సమాధానానికి 1 మార్కు తగ్గిస్తారు. వ్యవధి 30 నిమిషాలు.

☛ **పేపర్-3:** సంబంధిత విభాగానికి చెందిన సబ్జెక్టు నుంచి 50 ప్రశ్నలు - 150 మార్కులు. సరైన సమాధానానికి 3 మార్కులు. ప్రతి తప్పు సమాధానానికి 1 మార్కు తగ్గిస్తారు. వ్యవధి 1 గంట.

☛ పేపర్-1లో కనీసార్హత మార్కులు సాధించినవారికి మాత్రమే పేపర్-2, పేపర్-3 రాసే అవకాశం కల్పిస్తారు.

☛ పేపర్-2, పేపర్-3లో సాధించిన మార్కుల ఆధారంగానే అభ్యర్థుల తుది జాబితాను రూపొందిస్తారు.

సన్నద్ధత

జనరల్ ఇంటెలిజెన్స్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, రీజనింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్, సిట్యుయేషనల్ జడ్జిమెంట్, జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లిష్ లాంగ్వేజ్... ప్రశ్నలకు వివిధ పోటీ పరీక్షల పుస్తకాలను చదవొచ్చు.

☛ పాత ప్రశ్నపత్రాలను సాధన చేయడం ద్వారా సన్నద్ధత స్థాయిని ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవచ్చు.

☛ బలహీనంగా ఉన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. వాటికి అదనపు సమయాన్ని కేటాయించాలి.

☛ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండే టెస్ట్‌లనూ రాస్తుండాలి.

☛ ప్రశ్నలకు నిర్ణీత సమయంలోగా సమాధానాలు రాయడం సాధన చేయాలి.

☛ నెగెటివ్ మార్కులు ఉన్నాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. బాగా తెలిసిన ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు రాయాలి.